తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
30 మార్చి 2025
పేజీలు : 08



# నేడు ఉగాది పండుగ





## పచ్చడి, పంచంగశ్రవణం ప్రత్యేకం..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** 'ఉగాది' తెలుగు వారి పండుగ.. కొత్త సంవత్సరంలో ఉగాది తోనే పండుగలు ప్రారంభం అవుతాయి. యుగానికి అది తొలి రోజు అనే అర్థంలో ఉగాది పేరు వచ్చింది. ఉగాది తెలుగు సంవత్సారాది. నూతన సంవత్సరానికి కొత్త భవిష్యత్తుకు ఆహ్వానం పలుకుతూ జరుపుకునే పండుగ ఇది. ఉగాది అంటేనే షడ్రుచుల సమ్మేళనం. జీవితపు పరమార్థాలు, సుఖదు:ఖాలు, సంతోష, విషాదాలు, కోపతాపాలు ఇవన్నీ మన జీవితాన్ని నిర్దేశిస్తాయి. వీటిల్లో ఏది ఎక్కువ, తక్కువ అయినా జీవితం అర్థం లేకుండా గడుస్తుంది. అలా కాకుండా జీవితంలో అన్నింటిని సమభాగం చూపించేదే ఉగాది పచ్చడి. ఇది ఈ పండుగకు ప్రత్యేకమని చెప్పవచ్చు. తీపి, పులుపు, చేదు అన్నిరకాల కలయికతో పచ్చడి తయారు చేస్తారు. పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం, ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక..

'ఉగాది' తెలుగు సంవత్సారాది. కొత్త సంవత్సరానికి కొత్త భవిష్యత్తుకు ఆహ్వానం పలుకుతూ జరుపుకునే నిత్య నూతన పండుగ. ప్రభుత్వ సెలవు దినాల్లో ఉగాది పర్వదినం ఒకటి, రోజు మొత్తం వివిధ కార్యక్రమాలతో సాగే పండుగ ఈ ఉగాది. ఉదయం అభ్యంగనస్నానంతో మొదలైన ఈ పండుగ సాయంత్రం పంచాంగ శ్రవణంతో ముగుస్తుంది. ఉగాదినాడు పంచాంగశ్రవణం తప్పని సరిగా వినాలి. దీనివల్ల సంవత్సరం మొత్తం ఎలా జరగబోతుందో తెలుస్తుంది. ఈ పండుగకు ఇదే పెద్ద హైలేట్. మరే పండుగకీ లేని పంచాంగశ్రవణం స్పెషలిటీ ఉగాది సొంతం. కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితుల గురించి తెలుసుకోవడానికి అవసరమైన గ్రహశాంతులు జరిపించుకుని సుఖంగా ఉండటానికి పండితులు పంచాంగ శ్రవణం చేస్తారు. పంచాంగం అంటే అయిదు అంగములు అని అర్థం. అవి తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణంలు. వీటన్నింటినీ తెలిపేదే పంచాంగం. తిథి, వార, నక్షత్ర, యోగ, కరుణ ఫలితాన్ని తెలుసుకుంటే గంగాస్నానం చేసినంత పుణ్యం వస్తుందని పెద్దలు చెబుతుంటారు. ప్రస్తుతం అందరు ఇంగ్లీషు క్యాలెండర్ నే ఫాలో అవుతున్నారు కానీ, శుభకార్యాలు, పూజాలకు, పితృదేవతారాధన వంటి వాటికి తప్పనిసరిగా పంచాంగాన్ని వాడుతున్నారు. పూర్వం పంచాంగం తాటాకుల మీద రాయబడేది కాబట్టి అందరికి అందుబాటులో ఉండేకపోయేది. అందుకే ఉగాది రోజు ఊరు మొత్తం గుడిముందో, లేక ఏదైనా ప్రదేశంలోనో ఒక చోటకి చేరి పంచాంగ శ్రవణం చేసేవారు. కానీ ఇప్పుడు పంచాంగం అందిరికి అందుబాటులోకి వచ్చేసింది. దీంతో పంచాంగ శ్రవణాల ప్రాముఖ్యతా తగ్గిపోయింది. ఊరు మొత్తం కలిసి చేసుకునే ఈ పండుగ ఇప్పుడు గుళ్లకు మాత్రమే పరిమితమైంది.

# ఉగాది తెలుగు ప్రజల సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప పండుగ

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, మార్చి 29 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది తెలుగు ప్రజల సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప పండుగ అని, కొత్త ఆశలతో, నూతన ఉత్సాహంతో నిండిన విశేషమైన రోజు అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని, తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచిస్తూ, ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

# 'శని' దూరం కావాలని..

- **బారులు తీరి కనిపించిన భక్తులు**

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** తమకు పట్టిన శని దూరం కావాలని కోరుకుంటూ భక్తులు జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్ లో గల శని మహాత్ముని మందిరం వద్దకు భారీగా తరలి వచ్చారు. దీంతో ఆ ప్రాంతం అంతా భక్తులతో నిండిపోయింది. శనివారం రోజు అమావాశ్య వస్తే శని దేవునికి పూజలు చేస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఆ దేవుణ్ణి దర్శించుకునేందుకు అర్ధరాత్రి తెల్లవారు జాము నుంచే పెద్ద సంఖ్యలో ఆలయం బయట భక్తులు గంటల తరబడి బారులు తీరి కనిపించారు. పట్టణం నుంచే కాక జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి లైన్లో



నిల్చున్నారు. దారి పొడవునా భక్తులతో ఆ ప్రాంతం కిక్కిరిసి పోయి కనిపించింది. ఆలయంలోకి భక్తులను ఉదయం నాలుగు గంటల నుంచి లోనికి పంపించారు. తమకు ఉన్న శని దూరం కావాలని భక్తులు శని మహాత్మునికి వేడుకున్నారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వన్ టౌన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.


# సింగరేణి భూసంబంధిత సమస్యలపై సమగ్ర విచారణ

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి , మార్చి 29 (జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఒక నెల లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి హరికృష్ణ, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు శ్రీనివాస్, దేవేందర్, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. .. జిల్లాలోని సింగరేణి పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం గుత్తేదారుపల్లె గ్రామంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు నిబంధనల ప్రకారం అర్హులైన వారికి నష్టపరిహారం త్వరగా అందించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి ఆక్రమణకు పాల్పడిన అనర్హులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. నష్టపరిహారం కొరకు తప్పుడు వివరాలతో వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని, సింగరేణి భూములు ఆక్రమణ గురైనట్లయితే సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయి నివేదిక రూపొందించి, తద్వారా మిగతా 2లో..



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై జాప్యం!

- **దళారుల చేతిలో మోసపోవద్దు:మహబూబాబాద్ మార్కుఫెడ్ డిఎం శ్యాం కుమార్**

**కొత్తగూడ మార్చి 29 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో మిగతా 2లో..

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై జాప్యం!

మొక్కజొన్న వేసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరి పంట కు ప్రత్యామ్నాయంగా చిరుధాన్య పంటలు వేసుకుని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ అదే స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవడంతో రైతు నేరుగా దళారులను నమ్మి మోసపోవడం జరుగుతుంది. మొక్కజొన్న నీటి ఎద్దడి తట్టుకొని రైతుకు లాభ సాటి పంటగా ఉంది. తక్కువ నీటితో పంట పండుతుందన్న ఉద్దేశంతో ఎక్కువ మొత్తంలో ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ గంగారం మండలంలో యాసింగి సీజన్ లో సుమారుగా 5వేల కు పైగా మొక్కజొన్న సాగుచేశారు. అధిక మొత్తంలో మొక్కజొన్న సాగు చేశారు.

మొక్క జొన్న కోతలు అయిపోయినప్పటికీ ఇంతవరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులకు 2వేల కు అమ్మడం జరుగుతుందని తద్వారా రేటు తక్కువ వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర లభిస్తుందని రైతులు ఆశిస్తున్నారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు : మహబూబాబాద్ మార్క్ఫెడ్ డి ఎం శ్యాం కుమార్**

కొనుగోలు కేంద్రాల జాప్యంపై జనంసాక్షి మార్క్ఫెడ్ డిఎం శ్యాం కుమార్ ను వివరణ కోరగా శ్యాం కుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను మరో వారం రోజుల్లో ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు 32 కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అవసరం ఉన్నచోట మరిన్ని పెంచుతామని రైతులు అధైర్య పడద్దని నేరుగా ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం మద్దతు ధర రైతులకు అందిస్తామని అన్నారు. తొందరపడి దళారుల నమ్మి మోసపోవద్దని అన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి , మార్చి 29 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ లో చేపట్టిన ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటులో భాగంగా నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవనం పాతది అయిందని, ఈ క్రమంలో నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## సింగరేణి భూసంబంధిత సమస్యలపై సమగ్ర విచారణ

ఆక్రమణలు తొలగించే విధంగా సింగరేణి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములు, ఆస్తి పన్ను లను ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా చెల్లించాలని, సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ల ఆవిష్కరణ

- **విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడొద్దని పిలుపు**




**బెల్లంపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** యాంటీ నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను శనివారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆవిష్కరించారు. యాంటీ డ్రగ్ కమిటీ కళాశాల ఇన్చార్జి డాక్టర్ బొంకూరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు/ డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని సూచించారు. దీనివల్ల ఆరోగ్యం మరియు భవిష్యత్తు పాడవుతుందని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు రూపొందించిన పోస్టర్లను కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది అందరితో కలిసి ఆవిష్కరించారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో చేపట్టిన వివిధ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేసి వారి చేత యాంటీ నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారంగా చేపడతామని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీక్ష పరులతో పాటు కుటుంబ సభ్యులు భక్తి భావంతో ఉంటారు

- **ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నెరడిగొండ మార్చి29 (జనంసాక్షి):** గోర్ బంజారాలు సేవాలాల్ దీక్ష స్వీకరించిన ప్రతిఒక్కరి తోపాటు కుటుంబ సభ్యులు కూడా ఎంతో భక్తి భావంతో ఉంటారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం రోజున జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ తోపాటు ధర్మ ప్రచార్ బృందం సభ్యులు మండల కేంద్రంలోని గల ఎమ్మెల్యే వారి స్వగృహం నేరడిగొండలో ఆత్మీయ పలకరింపు లో భాగంగా కలిశారు. దీక్షభూమి కొత్తపల్లి నుండి బంజారా కాశీ పౌరదేవి మహారాష్ట్ర వరకు సేవాలాల్ దళ్ పాదయాత్ర తేదీ 31-03-2025 సేవాదళ్ ప్రారంభం దీక్షభూమిలో పాల్గొంటున్నా పదివేల మందికి తేదీ 1.4.2025 మంగళ వారం రోజున ఆదిలాబాద్ లో అన్న దానం చేయాలని కోరారు. వెంటనే బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ స్పందించి సమ్మతించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జాదవ్ ధర్మ ప్రచార్ అధ్యక్షులు సభ్యులు ఆడే వసంత్ రావు ధరమ్ సౌత్ అంబాజీ ధనరాజ్ చౌహాన్ విలాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కడెం, మార్చి 29(జనం సాక్షి) :** కడెం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన దుర్గం ఆనంద్, బొమ్మిడి రాజేశ్వర్ లకు సీఎం సహాయనిది చెక్కు వచ్చిన సందర్భం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం రోజున బాధితులకు సహాయనిది చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్, కే రాజేశ్వర్, హరీష్, దుర్గం పోశన్న, రవి గౌడ్, లింగన్న తదితరులు గ్రామస్తులు ఉన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- **122 యూనిట్ల రక్తం సేకరణ.**
- **రక్తదానం చేసిన బెల్లంపల్లి సివిల్ జడ్జి ముఖేష్ కుమార్.**
- **రక్తదానం చేసి ప్రాణదాతలు కండి బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ.**



**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో శనివారం జనహిత సేవా సమితి 8వ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బెల్లంపల్లి పట్టణం తాపీ సంఘ భవనంలో తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు. మెగా రక్తదాన శిబిరం లో 122 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి సివిల్ జడ్జి ముఖేష్ కుమార్ హాజరై రక్త దానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని, ప్రజలందరూ రక్తదానంపై అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. రక్తదాతలకి అభినందన పత్రాలు అందజేశారు. జనహిత సేవా సమితి కార్యక్రమాలు అభినందనీయమని రక్తదాతలని అభినందించారు. అనంతరం బెల్లంపల్లి ఆర్డీఓ హరిక్రిష్ణ రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని, రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని అన్నారు. ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమం నిర్వహించిన జనహిత సభ్యులని అభినందించారు. బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హాజరై రక్తదాతలను అభినందించి రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేశారు. జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానమని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న రక్తదాతలకు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు, సిబ్బందికి, జనహిత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, రెడ్ క్రాస్ సిబ్బంది జనహిత సభ్యులు పాల్గొన్నారు.

## రెండు చలివేంద్రాలు ప్రారంభం



**చింతలమానపల్లి మార్చి 29 ( జనం సాక్షి):** మండల కేంద్రంలోని డబ్బా గ్రామంలో శనివారం రోజున రెండు చలివేంద్రాలను ప్రారంభించిన స్థానిక ఎస్సై ఇస్లావత్ నరేష్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఎస్ యూత్ వెల్పర్ సొసైటీ వారి సహకారంతో డబ్బా గ్రామంలో 2 చలివేంద్రాలను ప్రారంభించడం చాలా ఆనందాయకమని అన్నారు వేసవికాలంలో ప్రయాణికులకు కానీ పరిసరాల ప్రాంత ప్రజలకు చల్లటి నీటిని అందుబాటులో ఉంచి వారి దాహానికి సహాయపడుతున్న ఎస్ ఆర్ ఎస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ కి ధన్యవాదాలు తెలిపారు ఇ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి కావుడే సాయి కిరణ్ సలహాదారు గుర్లే విలాస్ అభ్యులు కొట్రంగి తిరుపతి నాగరాజ్ మోహన్ వసంత్ మాజీ సర్పంచ్ రజిత నారాయణ నాయకులు దుర్గం అన్విజయ్ నికోడే శ్రీనివాస్ గ్రామస్థులు భిక్షపతి బోజయ్య శంకర్ తిరుపతి గౌడ్ ధోని లింగయ్య బరిగల శంకర్ అశోక్ శేఖర్ రామయ్య చంద్రు తదితరులు పాల్గొన్నారు

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**ఖానాపూర్ రూరల్ 29 మార్చి (జనం సాక్షి):** ఖానాపూర్ మండలంలోని తర్లపాడు వద్ద బ్లూకోట్ ఆధ్వర్యంలో శనివారం మహిళా కానిస్టేబుల్లు వాహనాల తనిఖీ చేశారు.. సరైన ధ్రువపత్రాలు, హెల్మెట్ లేని వాహనాలకు ఫైన్ విధించారు. రోడ్డు నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఇందులో పీసి లు మల్లీశ్వరి, శ్రావణి సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి, మార్చి 29 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధ్యాన్నిస్తున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేసామని వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కనున్న స్థలములో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక పార్కు, బ్రిక్స్, రైస్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికాభివృద్ధి. జరుగుతుందని, తద్వారా తమ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న 'అమ్మ పాలన' ద్వారా బాలల బలవృద్ధికి కృషి జరుగుతోందని అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, "సృష్టికర్త అమ్మ అయితే, సృష్టించినదీ అమ్మే" అని, మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బాలికల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, కొన్ని చోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని, మార్పు కోసం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు అంగన్వాడీ సిబ్బంది కోలాటం, నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. అంగన్‌వాడి సిబ్బంది ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం జిల్లా అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని మెమెంటో శాలువా ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాన్గుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ, ఎస్సీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమకుమారి,మహదేవపూర్ సిడిపిఓ రాధిక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**మంగపేట మార్చి 29(జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం టిడిపి రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలో కొడవలి రఘు, కమలాపురంలో లెక్కల వేణు గోపాల్ నాయుడు, రాజుపేటలో కంచర్ల రాంబాబు, భవనం శ్రీనివాస్ రెడ్డిలు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతుమర్తి రమేష్, జాగర్లపూడి నాగేశ్వరావు, మన్యం నాగేశ్వరావు, మహబూబ్ ఖాన్, అనంతుల శ్రీను, బొల్లె రాములు, భోగినేని శ్రీను, అనంత రామయ్య, ధూళిపాళ రవి, లింగన్న పాల్గొన్నారు.

### మూడు రోజులు శనగ

## కొనుగోలు నిలిపివేత

**నెరడిగొండ మార్చి29(జనంసాక్షి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)నెరడిగొండ పరిధిలోని రైతు సోదరులకు తెలియజేయునది నూతన సంవత్సరం ఉగాది,రంజాన్ పండగ కారణంగా తేదీ: 30/3/2025 ఆదివారం నుండి తేదీ: 2/4/25 బుధవారం వరకు నెరడిగొండలో శనగల కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. తిరిగి 03/4/25 గురువారం నుండి యధాతథంగా షేడ్యూల్ ప్రకారం కొనుగోలు జరపడం జరుగుతుంది. ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించీ సహకరించాలని పీఏసీఎస్ సెంటర్ ఇంచార్జి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నవోదయ ఫలితాల్లో భవిత కోచింగ్ సెంటర్ విద్యార్థులు ముందంజు

◆ 17 మంది విద్యార్థులు ఎంపిక



**నర్సంపేట,మార్చి 29 (జనంసాక్షి) :** నవోదయ 2025 ప్రవేశ పరీక్షలో నర్సంపేట పట్టణం భవిత కోచింగ్ సెంటర్ చెందిన విద్యార్థులు 17 మంది విద్యార్థులు ఎంపికైనట్లు భవిత కోచింగ్ సెంటర్ చైర్మన్, సంతోష్. ప్రిన్సిపాల్ సంజన. శనివారం తెలిపారు వారు మాట్లాడుతూ జనవరి నెలలో జరిగిన నవోదయ పరీక్ష ఫలితాలు 20 తారీఖున మార్చిలో విడుదలైనయని ఫలితాలు నర్సంపేట పట్టణంలో భవిత కోచింగ్ సెంటర్ చెందిన విద్యార్థులు 17 మంది మంచి ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు పిల్లలను అభినందించి వాళ్లకు మెమోటోలు అందజేసి స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నట్లు పేర్కొన్నారు గత పది సంవత్సరాల నుంచి నవోదయ గురుకులలో ఎంతో మంది పిల్లలు సీటు సాధించేలాగా భవిత కోచింగ్ సెంటర్ ముందంజలో ఉందన్నారు 10 12 సంవత్సరాలు పిల్లలు ఈ సంవత్సరంలో 2025లో17 మంది సీట్లు సాధించిన పిల్లలకు మంచి భవిష్యత్తు అందిస్తున్నామని అన్నారు సీటు సాధించిన విద్యార్థులు నెల్లుట్ల ప్రసన్న. చంద్రిక. కొనకంటి లాస్య. సుంకరబోయిన అక్షిత. నూరావత్ నివేదిక. ముత్యం శ్రీకృతి. బానోతు స్వాతి నాయక్ .హార్దిక్ పటేల్. ఆకుల కార్తీక్. మాదాసి ప్రజ్వన్. అజ్మీర భరత్. చంద్ర. శ్రీరామ్. అర్జున్. బాదావత్ రాజేష్ ఆంబోతు వర్షిత్. పోతుగంటి శ్రీజ . భూక్య తిరుపతి. మునిగల కార్తీక్. ప్రజ్వల్ మేకల అనుపు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు .

# సభ్యులు వడ్డీ లేని రుణాలకు అర్హత సాదించాలి

◆ నెన్నెల ఏపీఎం విజయలక్ష్మి



**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి) :** స్వయం సహాయక సభ్యులు రుణాలను సక్రమంగా చెల్లించి వడ్డీ లేని రుణాలకు అర్హత సాధించాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల ఐకేపీ ఏపీఎం విజయలక్ష్మి అన్నారు. శనివారం ఆమె వడ్డీలేని రుణం సాధించిన స్వయం సహాయక సంఘాలను అభినందించారు. నెన్నెల మండల వెన్నెల మండల సమాఖ్య 2024 - 25 సంవత్సరానికి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 24 కోట్ల 42 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాల్సి ఉండగా, ఈఆర్థిక సంవత్సరంలో 27 కోట్ల 32 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి 114 శాతం లక్ష్యం సాధించినట్లు ఆమె వివరించారు. గత సంవత్సరం ఇచ్చిన బ్యాంకు రుణాలకు సక్రమంగా కట్టిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం 471 సంఘాలకు 62.98 లక్షల రూపాయలు ఈనెల 24 మంజూరు చేయగా ఆయా స్వయం సహాయక సంఘాల పొదుపు ఖాతాల్లో జమ చేశామన్నారు. వడ్డీ లేని రుణం మంజూరు చేసిన ప్రభుత్వానికి మండల సమాఖ్య కృతజ్ఞతలు తెలిపిందని అన్నారు.

## అన్ని కులాల మతాల పండుగలు కలిసి జరుపుకోవాలి



**భూపాలపల్లి, మార్చి 29 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కేటీకే -5 ఇంక్లైన్ గని ఆవరణంలో రంజాన్ పండుగ సందర్భంగా మతసామరస్యాన్ని తెలుపుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే భావం తో కార్మికులకు, సూపర్వైజర్లకు, అధికారులకు టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో పాయసం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గుర్తింపు సంఘం భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ మాట్లాడుతూ ఈ అన్ని కులాల మతాల పండుగలను కార్మికులందరూ కలిసి కులాల మతాల అతీతంగా పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఏర్పాటు చేయడమైనదని కార్మికులకు తెలియజేశారు.గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ కులాలకు అతీతంగా కార్మికులందరూ ఐకమత్యంతో ఉండాలని అందరూ కలిసి ఎనిమిది గంటలు కష్టపడి పని చేయాలి అన్నారు. గని వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ మాట్లాడుతూ. సిఎండి ఉగాది, రంజాన్ సందర్భంగా పంపించిన కరపత్రాన్ని కార్మికులందరికీ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో , ఎండి ఆసిఫ్ పాషా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, దోర్నాల తిరుపతి ఫిట్ సెక్రెటరీ, నారాయణమూర్తి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, రాజేందర్, బి రాయమల్లు, పి రాజయ్య, కుమారస్వామి, నాగేంద్రబాబు, రాజు, ప్రకాష్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జీవశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

**భూపాలపల్లి , మార్చి 29 (జనంసాక్షి):** పదవ తరగతి పరీక్షలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో జీవ శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. 3449 విద్యార్థులకు 3442 మంది విద్యార్థులు హాజరైనట్లు , 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగొండ, ఆదర్శ పాఠశాల గణపురం సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం, ఆదర్శ పాఠశాల కాటారం లను సందర్శించారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలో సహకార గోదాం నిర్మించాలి

◆ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రైతులు



**గణపురం, మార్చి 29 (జనంసాక్షి):** మండలం లోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాల దృష్ట్యా గోదాం నిర్మించాలని శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల వినతి కి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందుకూరి బ్రహ్మాచారి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అక్రమంగా వాహనాలను ఆపి భయబ్రాంతులకు గురిచేస్తే నాన్ బెయిలబుల్ కేస్

◆ నమోదు చేస్తాం-సిఐ భీమేష్



**నేరడిగొండ, మార్చి29(జనంసాక్షి):** ఎవరుకుడా చట్టాన్ని చేతులకి తీసుకుంటూ ఎలాంటి వాహనాలను, ప్రజలను ఇబ్బంది కలిగించకుండా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ సిఐ భీమేష్ పేర్కొన్నారు.శనివారం రోజున మండలం రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఉదయం ఎనిమిది గంటల సమయంలో హైవే మీద లారీలు ఆపుతున్నారని సమాచారం రాగా నేరడిగొండ పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఎటువంటి అధికారం లేకుండా మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ వెళుతున్నటువంటి ఎద్దుల వాహనాలను అక్రమంగా అడ్డుకొని వాహన డ్రైవర్లు జావిద్ ఖాన్, జుబేరాన్‌లను బెదిరించడం జరిగినదని,లారీలో ఎద్లు కాకుండా ఆవులు ఉన్నాయని లారీలలో ఎక్కిచూస్తూ లారీ డ్రైవర్లను కొట్టడానికి వెళుతూ భయబ్రాంతులకు గురి చేసినారు. కావున ఇట్టి వారిపై నేరడిగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడినది.ఎవరు కూడా చట్టాన్ని చేతులకి తీసుకుంటూ ఎలాంటి వాహనాలను గాని ప్రజలకు గాని ఇబ్బంది కలిగించరాదు.ఏదైనా అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కి గాని,ఇచ్చోడ సీఐ 8712659936కి గాని,ఎస్ఐ నెరడి గొండ 8712659947కు సమాచారం అందించాలని ఇచ్చోడ సిఐ భీమేష్ తెలిపారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో శనివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రాం సింగ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చి రికార్డు సృష్టించారని అన్నారు. ఎన్టీఆర్ హయంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని, బడుగు బలహీన వర్గాలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం, జనత వస్త్రాలు, మండల పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చారని అన్నారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్, డ్వాక్రా గ్రూపులు, సింగరేణిలో పరుగు పందెం ద్వారా ఉద్యోగాలు నియమించాడని దాదాపు 30 నుండి 40 వేల వరకు కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని కొనియాడారు. నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అమలు చేయలేక పోతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకొని తెలుగుదేశం పార్టీని, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, సాలిగామ సాగర్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, కొత్తూరి నారాయణ, పుల్లూరి పోశం, మేకల రాజయ్య, మాదాసి గోపాల్, బొల్లు సత్యనారాయణ, గైని తిరుపతి, పెండ్యాల శ్రీనివాస్, వెంకటేశ్వర గౌడ్, రామగోని గంగాధర్ గౌడ్, దాగం పోశం, కొత్తపెల్లి సత్యనారాయణ, తివారి, వి రాములు, అజ్గర్ పాషా, నజీర్ పాషా, బోయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పత్తి విత్తనాలు వేయొద్దు

- నెన్నెల వ్యవసాయ అధికారిణి సృజన

**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి) :** రైతులు నకిలీ పత్తి విత్తనాలు వేయొద్దని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన అన్నారు. శనివారం ఆమె నెన్నెల మండలంలోని ఘనపూర్ గ్రామ శివారులోని వరి పొలాలను ఏఈఓ సుప్రజతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులకు యాసంగి వరిలో వచ్చు తెగుల్లు పురుగుల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే ఖరీఫ్‌లో నాణ్యమైన, లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చెయ్యాలని అన్నారు. నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసినా, అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్లైసిల్ పత్తి విత్తనాలు వాడడం వల్ల చర్మ సంబంధం ఉన్న వ్యాధుల వచ్చే అవకాశం ఉందని అన్నారు. కాన్సర్ వంటి వ్యాధి వస్తుందని, పంటకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు చనిపోయే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని ఆందోళన

**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం పక్కన రూ 2.30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసి నిర్మిస్తున్న రైతు బజార్ ను డంపింగ్ యార్డ్ మార్చడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలని బూడిది గడ్డ బస్తి ప్రజలు శనివారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మున్సిపల్ అధికారులు ముందుచూపు లేకుండా పట్టణ నడిబొడ్డులో నిర్మిస్తున్న రైతు బజార్ ను డంపింగ్ యార్డ్ మార్చడం వల్ల బస్తీ మొత్తం తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని, దీంతో తమ ఆరోగ్యాలు పాడవుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనట్లయితే మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



# విద్యార్థులకు ఎరువుల తయారీపై అవగాహన

- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య



**చెన్నారావుపేట, మార్చి 29 (జనంసాక్షి):** విద్యార్థులకు ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. శనివారం అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వన్డే సైంటిస్ట్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య పాల్గొని ఎరువుల తయారీ, కంపోస్టు ఎరువుల తయారీ, రసాయన ఎరువుల వాడకం వలన కలిగే లాభాలు, నష్టాలను విద్యార్థులకు వివరించారు. అలాగే భూసార పరీక్ష పద్ధతులు, వానపాముల పెంపకం, వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని కూలంకషంగా అధ్యయనం చేయించారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్త సౌమ్యను పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అఖిల్ మాల

**బచ్చన్నపేట మార్చి 29 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి నేడు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా స్థానం సంపాదించిన అద్దంకి దయాకర్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జాతీయ మాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల అఖిల్ మాల అన్నారు . శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని తన భుజాల మీద వేసుకొని అధికార పార్టీని ప్రశ్నించిన వారిలో మొదటి వరుసలో దయాకర్ ముందుంటాడని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మాల జాతి బిడ్డ అద్దంకి దయాకర్ కు మంత్రి పదవిని కేటాయించి కాంగ్రెస్ పార్టీ సామాన్యులకు సైతం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అధికారంలోకి రావడానికి కృషిచేసిన వ్యక్తి అద్దంకి దయాకర్ అని ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



# కెటిఆర్ సేన మండల అధ్యక్షులుగా మురహరి తిరుపతి

**చిట్యాల, మార్చి 29 (జనంసాక్షి) :** చిట్యాల మండల కేటీఆర్ సేన మండల అధ్యక్షులు గా మురహరి తిరుపతి ని నియమించినట్టు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు ప్రకటించారు. ఈ మేరకు శనివారం వారికి నియమకపత్రాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ మండల కేంద్రంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మాజీ జడ్పీటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, దూదిపాల తిరుపతి రెడ్డి, ఆరె పల్లి సమ్మయ్య, యూత్ నాయకులు గుండు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు

**చిట్యాల, మార్చి 29 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా ఆవిర్భావ వేడుకలు దూడపాక సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడహక్ కమిటీ సభ్యులు కోడెల భద్రయ్య పాల్గొని, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారకరామారావు అనతి కాలంలోనే పార్టీని స్థాపించి అధికారం చేపట్టి పేద ప్రజల కు రెండు రూపాయల కే బియ్యం అందజేశారు. జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సగం వాటా, 50 రూపాయలకే వ్యవసాయ మోటార్లకు కరెంటు సౌకర్యం, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి మండల రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చి మెరుగైన ప్రజాపాలన అందించిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శంకర్రావు, సామల సాంబయ్య, రాజు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహంగా ఉగాది వేడుకలు



**ముధోల్, మార్చ్ 29(జనంసాక్షి) :**నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని శ్రీ అక్షర పాఠశాలలో శనివారం ఉగాది పండుగను ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పచ్చటి తోరణాలతో మండపమును ఏర్పాటు చేసి విద్యార్థులు విద్యార్థినులు ఆరు రుచులతో కూడిన పచ్చడిని తయారు చేసి పాఠశాలలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలతో పాటు పాఠశాల యాజమాన్యానికి పంచి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది ఆదివారం సెలవు రోజు రావడంతో ముందస్తుగా పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ ఉగాది పచ్చడి తయారు చేసే విధానం ,ఉగాది యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ పాఠశాల ఆవరణలో ఉగాది సంబరాలు జరుపుకోవడంతో విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను, ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలుసుకుంటారని అన్నారు. అందుకే ప్రతి పండగను పాఠశాలలో విద్యార్థులతో జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- సిఐ రంజిత్ రావు

**శాయంపేట ,మార్చి 29(జనంసాక్షి):** పరకాల లోని లలిత కన్వెన్షన్ హాల్ లో ఏప్రిల్ ,4 ఉదయం 10 గంటలకు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుంది. కావున శాయంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత మీ సర్టిఫికెట్ల తో తప్పకుండా జాబ్ మేళా లో పాల్గొని మీకున్నటువంటి స్కిల్స్ ద్వారా ఉద్యోగాలు పొందండి. జాబ్ మేళా ఒక్క రోజు మాత్రమే ఉంటుంది. కావున నిరుద్యోగ యువత అందరూ పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని సిఐ రంజిత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.



# అనారోగ్యంతో ఆకస్మిక మృతి

- నివాళులర్పించిన రాజశేఖర్

**నరసింహులపేట(జనంసాక్షి):** అనారోగ్యాలరీత్యా ఆకస్మికంగా మరణించిన మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి,మల్సూర్ మృతదేహాలను సందర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అనుబంధాలను యాది చేసుకున్నారు. కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట వాగీయ నాయక్,ఉంగరాల మధు,ఎండి అమీర్ పాషా, తోట జంపయ్య,రవి,బిచ్చా తదితరులు ఉన్నారు.



# ముగిసిన జనపనార సంచుల తయారీ శిక్షణ కార్యక్రమం



**వరంగల్ ఎంజీఎం, మార్చి 29 (జనంసాక్షి):** భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, హైదరాబాద్ సౌజన్యంతో, పివి నరసింహరావు పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోనీ కృషి విజ్ఞాన కేంద్రం మామునూరులో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి జనపనార సంచుల తయారీ శిక్షణ కార్యక్రమం శనివారం 25 -3-25 నాడు హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య సంస్థలో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ పాల్గొన్నారు. వారు అదితులతో కలసి జనపనార తయారీ కరపత్రాన్ని విడుదల చేసినారు. తరువాత మాట్లాడుతూ వాతావరణ సాయిత జనపనార సంచులను వాడటం వలన వాతావరణం కాపాడుకోవచ్చును, శిక్షణలో పాల్గొన్నవారు తమంతట తాము ఒక యూనిట్ ప్రారంభించాలి అని సూచించారు. ప్లాస్టిక్ సంచుల వాడకం తాగించాలి, వాటిని పశువులు తినడం వలన మరణాలు సంభవిస్తాయి. డాక్టర్ రామసుబ్రమణియన్ నామ్ ఇన్చార్జి జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళికలో భాగంగా విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి అని తెలిపినారు దానికి నామ్ సహకరించింది అని తెలిపినారు. ప్లాస్టిక్ సంచులు వాడడం వలన వాతావరణం కలుషితం అవుతుంది అదే విదంగా నాళాలు మూసుకొని పోతాయి అని సూచించారు. ఈ ముగింపు సమావేశానికి ముందు డాక్టర్ అరుణ్జ్యోతి ఆధ్వర్యంలో అమీర్‌పేట లోని ప్రభావన మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీ జ్యూట్ యూనిట్‌ను సందర్శించినారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ రాజన్న, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్జ్యోతి, నామ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నిర్మల, డాక్టర్ సాయికిరణ్ మరియు హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



**నర్సంపేట, మార్చి 29 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి మంత్రి పదవికి అర్హుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి కేటాయించాలని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ శనివారం కోరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మొదట ప్రాధాన్యత కల్పించాలని అన్నారు 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన త్యాగాన్ని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించి మంత్రి పదవిని కట్టబెట్టాలన్నారు మొదటి సారిగా నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్‌గా వరంగల్ డీసీసీబీ చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పీసీసీ సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులను చేపట్టి క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలన్నాలి, ఏఐసిసి అధ్యక్షులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, లను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కోతి మమత, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూరం సాంబాలక్ష్మి, నల్లబెల్లి మండల మహిళా అధ్యక్షురాలు సిల్వార్ జ్యోతి, ఉపాధ్యక్షురాలు గట్ల కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా పరకాల

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, మార్చి 29 (జనంసాక్షి):** పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు.కళాశాల ప్రాంగణాన్ని సుందరీ కరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు.ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను స్థానిక నిరుద్యోగ యువత ఉపాధించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.అలాగే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంకు సుందరీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రనకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, ప్లేస్మెంట్స్, ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ సవీన్ రెడ్డి, హనుమకొండ ఇండస్ట్రీస్ జిఎం నవీన్, ఆర్డీవోనారాయణ,అధికారులు,ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

# సిద్ధార్థలో ముందస్తుగా ఉగాది పండుగ వేడుకలు



**చెన్నారావుపేట, మార్చి 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో శనివారం ముందస్తుగా ఉగాది పండుగ వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. అనంతరం సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ రోజున కొత్త ఆశలతో ముందుకెళ్లాలన్నారు .మన జీవితంలో సుఖదుఃఖాలు సహజమన్నారు.ఉగాది పచ్చడి ఆరు రుచులతో ఉంటుందని పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నూతన ఆశయాలతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగగిరిలో పౌర హక్కుల దినోత్సవం

- చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్



**చెన్నారావుపేట, మార్చి 29(జనంసాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణికుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాలలోని దళితులను చిన్న చూపు చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని సూచించారు. అనంతరం పౌర హక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, పశు వైద్యాధికారి మంజీలాల్, సిహెచ్ఓ భద్రయ్య, ఏపీవో ఈశ్వర్, గిర్దావర్ మహ్మద్ రషీద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి



**చెన్నారావుపేట, మార్చి 29 (జనంసాక్షి):** సహకార సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి అన్నారు. శనివారం మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో 70వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1998లో సొసైటీలో ఎల్టి లోన్లు తీసుకున్న రైతులకు 40 శాతం రాయితీ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే స్వల్పకాలిక రుణాలు తీసుకున్న రైతులు ఏడాదిలోపు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అంతేకాక సహకార సంఘంలో అప్పుగా తీసుకున్న రుణాలను రైతులు ఎప్పటికప్పుడు చెల్లిస్తూ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, అమ్మ రాజేష్, బండి హరీష్, సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, సొసైటీ డైరెక్టర్లు మొగిలి వెంకట్ రెడ్డి, దొంతర బోయిన కొమ్మాలు, అలువాల శాంతమ్మ, మల్లాడి వీరారెడ్డి, బండి స్వరూప, గడ్డల స్వరూప, భూక్య హుస్సేన్, సొసైటీ సీఈవో పులి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ సెలూన్ వ్యవస్థను రద్దు చేస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి, మార్చి 29 (జనంసాక్షి):** కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా భూపాలపల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ కూడలి నందు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్నారు.భూపాలపల్లి మంజు నగర్‌లో పింక్స్ అండ్ బ్లూమ్స్ అనే కార్పొరే సెలూన్ ఓపెన్ చేయుటకు సిద్ధమవుతున్న సమయంలో, పేద మధ్యతరగతి కుటుంబాలలో చేతివృత్తులు చేసుకుంటున్న వారి ఉపాధి కోల్పోతుందని గత కొన్ని రోజులుగా దీక్షలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్ష విరమింపజేసి కార్పోరేట్ సెలూన్ వ్యవస్థను భూపాలపల్లికి రాకుండా చూసుకుంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్ వెంటనే రద్దు చేయాలి

- నాయిని బ్రాహ్మణ కుల వృత్తి కన్నేసిన కార్పొరేట్ సంస్థలు



**మల్హర్, మార్చి 29(జనంసాక్షి) :**భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండల పరది లోని కొయ్యూరు కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నాయి బ్రాహ్మణ కులవృత్తిపై కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారు.మాకు మా కుల వృత్తి మానవ జీవితంలో మనిషి పుట్టిన రోజు నుంచి మొదలుపెడితే మరణించిన తర్వాత కూడా కార్యక్రమాలు చేసేది మా కులమే,అయ్యా మా పేద కుటుంబాల మీద భూపాల్ పల్లి జిల్లా మంజూరు నగర్‌లో కార్పొరేట్ సెలూన్ ఏర్పాటు చేశారు.ప్రభుత్వ వెంటనే స్పందించి రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు 8వ రోజుకు నిరాహార దీక్షకు మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు కుల సంఘాల వివిధ పార్టీల నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం మా వృత్తిపరంగా మా అందరికి న్యాయం చెయ్యాలి అని ప్రభుత్వాన్ని కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయిని బ్రాహ్మణ కులస్తులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**వరంగల్ ఎంజీఎం, మార్చి 29(జనంసాక్షి):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య కేక్ కట్ చేసి ఉగాది వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి అందించి శ్రీ విశ్వావసు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ.. యుగ అంటే యుగం, ఆది అంటే ప్రారంభం అంటే కొత్త యుగం ప్రారంభం అని అర్థం. చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. అంటే కాల గణాన్ని, గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్షాధికులను బ్రహ్మదేవుడు సృష్టించాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుండే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. అలాగే తెలుగు వారు నూతన సంవత్సరంలో జరుపుకునే మొదటి పండుగ. ఈ పండుగ ప్రత్యేకత ఉగాది పచ్చడి, ఇది షడ్రుచుల సమ్మేళనం, మరే ఇతర ప్రాంతాల్లో లేని ఉగాది పచ్చడి తెలుగు వారికే సొంతం. అందుకే ఉగాది పచ్చడి తిని కొత్త పనులు ప్రారంభిస్తారు. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. బెల్లం ఆనందానికి ప్రతీక, ఉప్పు రుచికి సంకేతం, వేప పువ్వు బాధలను తెలుపుతుంది, చింతపండు నేర్పుగా ఉండడం, మామిడి కొత్త సవాళ్లను ఎదుర్కోవడం, కారం సహనం కోల్పోయేటట్లు చేస్తుందని, ఈ పండుగ నాడు వీటన్ని టిని సమపాళ్లలో స్వీకరించి జీవితం



లో వచ్చే కష్టసుఖాలను కూడా సమానంగా స్వీకరించాలన్న సందేశాన్ని అందించడమే ఈ ఉగాది పచ్చడి ప్రత్యేకత అని తెలిపారు. ఈ పండుగను తెలుగు వారే కాకుం డా మరాఠీలు గుడి పడ్వా, తమిళులు పుత్తాండు, మలయాళీలు విశు, సిక్కులు వైశాఖీ, బెంగాలీలు పోయ్, బైసాన్ అనే పేర్లతో జరుపుకు ంటారని, మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల గురించి బాల్యం నుండే తెలియ చేయాలనే ఉద్దేశంతో ఈ రోజు పాఠ శాలలో ఉగాది వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ శంకుస్థాపన

- అర్హులైన అందరికీ ఇంద్రమ్మ ఇల్లు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పెద్దవంగర, మార్చి 29 (జనంసాక్షి) :** అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.నిరుపేదలకు న్యాయమైన గృహావకాశం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ముఖ్యమంత్రి దృష్టిలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రేయస్సు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. పైలెట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనుంది,అని తెలిపారు.ఇల్లు లేని పేదలకు భద్రతతో కూడిన నివాస స్థలం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఎమ్మెల్యే అన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆశ కలుగుతోంది. ఇది కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు, అది సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక" అని పేర్కొన్నారు.ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలనాత్మక నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వసతులతో కూడిన గృహ నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జి విజయపాల్ రెడ్డి,మార్కెట్ డైరె



క్టర్ ముత్యాల పూర్ణచందర్, గోపాల్ నాయక్ ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఒరిగంటి సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల ఎస్ టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కర్ణాకర్, అధ్యక్షులు మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, మండల యూత్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ఎరుకుల సమ్మయ్య గౌడ్, మండల మండల సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, మాజీ పిఏసిఎస్ వైస్ చేర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బానోత్ వెంకన్న, తోటకూరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల యాకన్న, వెంకన్న,గోపాల్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్,బండారి వెంకన్న, పాల్గొన్నారు

# ఉత్తమ ఉద్యోగులకు ఘనంగా సన్మానం

**చిట్యాల, మార్చ్ 29 (జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ డి దబ్బూ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులకు శాలువా, షీల్డ్స్ సర్టిఫికెట్స్‌తో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని కొత్త కొత్తపేట అంగన్వాడీ టీచర్ ఉమాదేవి, ఆయాపూర్ గ్రామానికి చెందిన ఓదమ్మ మండల సూపర్వైజర్ జయప్రదను శాలువా షీల్డ్స్ సర్టిఫికెట్స్‌తో ఘనంగా సన్మానించారు. అలాగే 20 మంది కోలాటం ఆటల పోటీలలో గెలుపొందిన అంగన్వాడీ టీచర్స్ సాధన, విజయ, తిరుమల, సుజాతకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మా ట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పక్కనున్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే ,సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారు. రాణిరుద్రమ, సమ్మక్క సాలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని



సూచించారు. సృష్టి కర్త అమ్మా అయితే, సృష్టించినది అమ్మే అని, మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బాలికల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, కొన్నిచోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని, మార్పు కోసం బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల దివ్యంగుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ ఎస్సీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమ కుమారి ,ఆర్డీవో రవి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూ కళాశాలల్లో హెచ్ సిఈసి కోర్సు ప్రవేశపెట్టాలి

**నిర్మల్ రూరల్, మార్చ్ 29,(జనంసాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి నూతనంగా హెచ్ సీఈసీ కోర్సును ప్రవేశపెట్టాలని కోరుతూ జిల్లా మాధ్యమిక వైద్యాధికారి పరుశురాం రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల



చరిత్ర అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.. ఈసందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక అవసరాలకు అనుగుణంగా. మార్పులు చేయక పోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు హెచ్ఇసి కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకోక పోవడంతో గతకొన్ని సంవత్సరాలుగా అడ్మిషన్లు తగ్గుముఖం పట్టాయి. సైన్స్, మ్యాన్ సబ్జెక్టుల్లాగే హెచ్ ఇసి,సిఇసి గ్రూపులను కలిపి హెచ్ సిఇసి,కోర్సులు ప్రవేశ పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్ కుమార్, సిర్ర రవీందర్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కాల్టెక్స్‌లో రెండిళ్లలో చోరీ

**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాల్టెక్స్‌లో శనివారం తెల్లవారు జామున దొంగలు చోరీలకు పాల్పడ్డారు. కాల్ టెక్స్ ప్రాంతంలోని రెండిళ్లలో చొరబడి పెద్ద మొత్తంలో దొంగతనానికి పాల్పడ్డారు. ఇటీవలనే గృహప్రవేశం చేసిన బిఆర్ఎస్ నాయకుడు సాన శ్రావణ్ తన ఇంట్లో నిద్రిస్తు



ండగా దొంగలు చొరబడ్డారు. ఇంట్లోని బీరువాని పగలగొట్టి అందులో నుండి 14 తులాల బంగారం, కిలోన్నర వెండిని ఎత్తుకెళ్లారు. అదే ప్రాంతంలోఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుధాకర్ కు చెందిన ఇంట్లో చొరబడి లక్ష నగదుతో పాటు 3 తులాల బంగారం దోచుకెళ్లారు. ఇదే ఘటనలో కాలనీలో ఇళ్ళ ముందు నిలిపి ఉంచిన 4 బైకులను దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుల నుండి విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలొద్దీన్, బెల్లంపల్లి టూ టౌన్ మహేందర్, తాళ్లగురిజాల రమేష్, వన్ టౌన్ ఎస్సై రాకేష్, ఏఎస్ఐ తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్ తో బాధితుల ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విషయం తెలిసిన వెంటనే బాధితుడు సాన శ్రావణ్ ఇంటికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దొంగలను గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీసులను కోరారు. త్వరలోనే ఈ సంఘటనకు పాల్పడిన దొంగలను పట్టుకుంటామని ఏసిపి రవికుమార్ తెలిపారు. డాగ్ స్క్వాడ్ తో పాటు క్లూస్ టీం లతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం ఉద్భవించిన టిడిపి

- టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పుట్ట రజనీకాంత్



**స్టేషన్ ఘనపూర్, మార్చి 29 (జనంసాక్షి) :** పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా,ప్రగతి –ప్రజా సంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పుట్ట రజనీకాంత్ అన్నారు.తెలుగుదేశంపార్టీ 43 వ ఆవిర్భా వ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో శనివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ పుట్ట రజినీకాంత్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగానిర్వహించారు.ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు, అనంత రం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం అని అన్నారు. ఆనాడు స్వర్గీయ నంద మూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా పేదవారి ఆకలి తీర్చేందుకు రెండురూపాయలకే కిలో బియ్యం అందించారని, సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో పేద ప్రజలకు అన్ని విధాల న్యాయం జరిగిందన్నారు.వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజి కంగా,ఆర్థికంగా,రాజకీయంగాఆదుకొని అక్కున చేర్చు కున్న పార్టీ తెలుగుదేశం అని,తెలుగు ప్రజలు ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి, నాయకులు మేకల రమేష్, ఎల్లయ్య, ఆరూరి రాజు,కలకోట రమేష్,కొట్టే దామోద ర్, అశోక్ రెడ్డి,కే వెంకటేష్, సిద్ది రాములు,అనిల్, నాగ పల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని ఫోటోతో రేషన్ కార్డులు జారీ చేయాలి

◆ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 29 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోతో రేషన్ కార్డులు జారీ చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. నరేంద్ర మోడీ ఫోటోతో రేషన్ కార్డులు జారీచేయాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డిఓ వెంకన్న కు వినతి పత్రం అందజేసా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకంద్వారా జాతీయ పంపిణీ ఉత్పత్తి కేంద్రాలకు, చౌక ధరల దుకాణాలకు ఉచితంగా బియ్యం ఇవ్వడాన్ని గుర్తించి ప్రజలు కోరి తెచ్చుకున్న కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ పథకా లను అమలులోకి తీసుకు వస్తున్న విధానాన్ని ప్రజలు హర్షిస్తున్నారని గుర్తు చేశారు. గత పాలకులు నడిచిన దారిలోనే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంకూడా అదే విధంగా ప్రజలను మోసగిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ ఖాతాలో వేసుకొని డబ్బా కొట్టుకుంటున్నారని, ఇదే ఒరవడితో సాగితే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కి పడుతుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరితో రేషన్ కార్డుల మీద, రేషన్ షాపుల ముందు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నటు వంటి సరుకుల పట్టికలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ని ముద్రించకపోవడం వారి అహంకార నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళుతెరిచి నరేంద్రమోడీ ఫోటో ముద్రణతో కూడినటు వంటి రేషన్ కార్డుల జారీ చేసి ప్రజల ఆకాంక్షను నిబద్ధ తతో నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇనుగాల యుగేందర్ రెడ్డి, సట్ల వెంకటరమణ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రడపాక ప్రదీప్,కొలనుపాక శరత్ కుమార్,ఇల్లందులసారయ్య, బుచ్చయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

◆ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి మార్చి 29(జనంసాక్షి):** గ్రామీణ అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని కొండూరు గ్రామంలో బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం కేశవపురం,మహబూబ్ నగర్,పెర్కవేడు గ్రామంలో పల్లె దవఖానను ప్రారంభించారు. గన్నారం,ఏకే తండా గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,చారిత్రాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిధి అని అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని,నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో నెరవేరుస్తాన్నాని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని.గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు.గ్రామస్తులు,ఆరోగ్య సమస్యల రీత్యా సూదుర పట్టణాలకు వైద్యం చేపించుకోలేని వారికి ఈ పల్లె దవఖానాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.వైద్యులు అందుబాటులో ఉండి గ్రామస్తులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,అధికారులు ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్, పిఆర్ఏఈ శ్రీ ప్రియ,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్,మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునితా, ముఖ్య నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాలపై నిర్వహణ లోపం

◆ పట్టించుకునే వారు లేక పూర్తిగా ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు ◆ నిర్వహణ బాధ్యతలను పూర్తిగా మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మంగపేట, మార్చి 29(జనంసాక్షి) :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాలను గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను కేటాయించి ఏర్పాటు చేయడంతో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో మొక్కలు పచ్చదనంతో కళకళలాడుతూ కనిపించాయి కానీ నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటీ నుండి కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు చుక్కనీరు లేక ఎండిపోయి పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి నిర్జీవంగా మారిపోయాయని భారతీయ జనతా పార్టీ మండలశాఖ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం హరితవణాల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ఎంతో బాధాకరమని వారన్నారు. పల్లె ప్రకృతి వనాలపై అధికారులు కూడా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. లక్షల రూపాయల విలువ గల మొక్కలు చుక్కనీరు లేక నిర్జీవంగా మారుతున్న కూడా ప్రభుత్వం గానీ అధికారులు గానీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సాంబయ్య అన్నారు. ఎండాకాలం సమీపించి ఎండలు తీవ్రస్థాయిలో ఉండడం చేత మొక్కలకు నీరు లేక చనిపోతున్నాయని కనీసం వాటికి నీరు అందించి లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మధుసూదన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ పాల్గొన్నారు.

# త్వరలో కాళేశ్వరం చేరనున్న సరస్వతీ మాత విగ్రహం



**కాళేశ్వరం, మార్చి 29,(జనంసాక్షి) :** పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో మే నెలలో జరగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా సరస్వతి ఘాట్లో ప్రతిష్ఠంచనున్న శ్రీ మహా సరస్వతి అమ్మవారి రాతి విగ్రహం వేదమూర్తుల విగ్రహాల తయారీ తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురంలో జరుగుతున్నది. అట్టి విగ్రహాలు 70 శాతం తయారీ పూర్తయిన సందర్భంగా దేవాదాయ శాఖ స్థపతి వల్లినాయగం, యస్ ఈ కనక దుర్గా ప్రసాద్ , టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ గోవింద హరి ,కాళేశ్వర ఆలయ ఈవో మహేష్ మహాబలిపురం వెళ్లి విగ్రహాలను పరిశీలించి విగ్రహ తయారీదారులకు కొన్ని సూచనలు చేసారు. ఈ విగ్రహాలన్నీ ఏప్రిల్ రెండవ వారంలో కాళేశ్వరం తీసుకు రానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన రవీందర్ రావు



**ఖానాపురం, మార్చి 29 (జనంసాక్షి) :** ఖానాపురం మండల అశోక్ నగర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడు శీలం దేవేందర్కు రెండు చెక్కులను ఒక లక్ష 20వేల రూపాయలు చెక్కును. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశల మేరకు నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు సీఎం ఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్జి శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్,,డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు కదురు సారయ్య, మాజి వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునిధర్, గ్రామ కార్యదర్శి కర్ర రాజేందర్, యూత్ అధ్యక్షులు దొడ్ల మురళి, జాడి కిరణ్, కర్రి మల్లయ్య పెంశెట్టి రత్నసాగర్, కదురు ఉప్పలయ్య బండోస్ అశోక్ కొత్త ఉప్పలయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 29 (జనంసాక్షి) :** జూనియర్ సివిల్ జడ్జ్, జే ఎఫ్ సి ఎం కోర్ట్ స్టేషన్ ఘన్పూర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం స్టేషన్ఘన్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ ఆధ్వ ర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని పరిచయం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కనకం రమేష్ పాటు బార్ అసోసియేషన్ కమిటీ అందరిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన్పూర్ కోర్టు గురించి తెలపడం జరిగింది . అందులో ముఖ్యంగా స్టేషన్ఘన్పూర్ కోర్టుకు నూతన భవనము మంజూరు చేయించాల్సిందిగా కోరడం జరిగిందని, ఘన్పూర్ కోర్టుకు రెగ్యులర్ అధికారిని కేటాయించే విధంగా లా సెక్రటరీ మాట్లాడవలసిందిగా కోరిన వెంటనే లా సెక్రెటరీ తోటి కడియం మాట్లాడి అతి త్వరలోనే రెగ్యులర్ ఆఫీసర్ ను కేటాయించేవిధంగా ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కనకం రమేష్ తెలిపారు. నూతన కమిటీకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలి పారు. ఈకార్యక్రమంలోబార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ , అడ్వకేట్స్ మునిగాల రవీందర్, ఎస్ కె షణ్ముకుమారి, పసునూటి శ్రీలత,టిఆర్ సాల్మన్ రాజ్, ఆమరోజు శ్రీనివాస్, గుర్రపు బాబు, శ్రీశైలం, మారపాక ప్ర లక్ష్మన్, వద్లూరి వనిత, సిద్ధం శ్వేత, పసునూటి రమేష్, అబ్బాస్ అలీ, రామకృష్ణారెడ్డి, జోగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్ ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి , మార్చి 29 (జనంసాక్షి)** :పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం శనివారం నాడు మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ ,మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ఒకే వేదిక పై గురు శిష్యుల సన్మానం




**భీమదేవరపల్లి,(జనంసాక్షి) :** గురువును మించిన శిష్యుడు' అనే మాటను చాలామ ంది వినే ఉంటారు. సాధారణంగా ఈ మాటను చాలా సందర్భాల్లో ప్రయోగిస్తూ ఉంటాం. అయితే, యథా లాపంగా ఉపయోగించినా, ఇక్కడ మాత్రం గురువును మించిన శిష్యురాలు అనిపించుకుంది. ఓ శిష్యురాలు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన విశ్వవసు ఉగాది వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా మారపల్లి సునీతా రాణి జెడ్పిహెచ్ఎస్ కొత్తకొండ అలాగే ఈ ప్రధానోపాధ్యాయురాలి శిష్యురాలైన ఉమారాణి కూడా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఒకే వేదికపై సన్మానం అందుకున్నారు. ఒకే వేదికపై గురుశిష్యులకు సన్మానం చేయడంతో ఉమారాణి, తన గురువు సునీతా రాణి ఆశీస్సులు తీసుకొనడం, ప్రధానోపాధ్యాయురాలు సునీతా రాణి తన శిష్యురాలిని అభినందించడం, ఇది చూసిన అధ్యాపక లోకం ఆనందిం చడం జరిగింది.

# ఎస్టిపిపి లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు చేయాలి

- **ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను అవమానపరిస్తే సహించేది లేదు**
- **పవర్ మేక్ హెచ్ ఆర్ పై అగ్రహం**
- **ఎస్సీ ఎస్టీ చైర్మన్ వెంకటయ్య.**



**జైపూర్, మార్చి 29 (జనంసాక్షి) :** అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా నిబంధనల ప్రకారం ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో ఎస్సీ, ఎస్టీ లకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉన్నప్పటికీ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఎస్సీ ఎస్టీలు కిందిస్థాయి ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని, ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలో నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య కోరారు. శనివారం నాడు జైపూర్ మండల కేంద్రంలోని జైపూర్ పవర్ ప్లాంట్ లోని అడ్మిన్ బిల్డింగ్ లో పవర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో ఆయన రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పవర్ ప్లాంట్ లో ఉన్న సింగరేణి పవర్ మేక్ వంటి ఇతర కాంట్రాక్ట్ కంపెనీల లో విధులు నిర్వహిస్తున్న ఎగ్జిక్యూటివ్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎస్సీ ఎస్టీలు ఎంతమంది ఉన్నారని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హతలు ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అవసరమైతే స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా శిక్షణలు ఇచ్చి వారిని ఉన్నత ఉద్యోగాల్లోకి తీసుకోవాలని సూచించారు పవర్ ప్లాంట్ ఏర్పాటులో భూములు కోల్పోయిన భూనిర్వాసితుల కుటుంబాలకు మనం ఏం చేసిన తక్కువ నేనని జీవో నెంబర్ 59 ప్రకారం ఎస్సీ ఎస్టీల పిల్లలను భూ నిర్వాసితులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యత పవర్ ప్లాంట్ తీసుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు భూములు కోల్పోయిన ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఆయా గ్రామాలలో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులకు సూచించారు భూనిర్వాసితుల పిల్లలకు కంపెనీలోని ఉద్యోగాలు కల్పించాలని ఉద్యోగాలు కల్పించే విషయంలో వివిధ కంపెనీలు, వివిధ సంస్థలు రిజర్వేషన్ పద్ధతిని పాటించాలని కోరారు. పవర్ మేక్ కంపెనీ హెచ్ఆర్ సరిగా ఎస్సీ ఎస్టీల ఉద్యోగాల వివరాలు చెప్పనందున పూర్తి సమాచారం అందించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారులు మండలంలోని నిరుద్యోగస్తులు ప్రిపరేషన్ కావడానికి పవర్ ప్లాంట్ లో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని పవర్ ప్లాంట్ ప్రధాన గేటు ముందు ఏర్పాటు చేయాలని చైర్మన్ కి సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ పంతుల నాయక్ ఆధ్వర్యంలోవినతి పత్రం అందజేశారు దీనిపైన సానుకూలంగాచైర్మన్ స్పందించారు. సింగరేణి సంస్థ సీ అండ్ ఎండి బలరాం తో మాట్లాడి తప్పకుండా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను అవమానించరాదని ఎస్సీ ఎస్టీలకు అన్ని విషయాలలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ శ్రీనివాసులు శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ ఎస్సీ కమిషన్ సభ్యులు రేగుంట ప్రవీణ్ కుమార్ కుసురం నీలాదేవి రాంబాబు నాయక్ కొంకటి లక్ష్మీనారాయణ జిల్లా శంకర్ ఎస్ ఓటు ప్రభాకర్ రావు ఓఎం చీఫ్ జెన్ సింగ్ డిజిఎం మధురమోహన్ రావ్ తదితరులు పాల్గొన్నారు



## బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషిద్ధం

- **మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**

**రామకృష్ణాపూర్, మార్చి 29 (జనంసాక్షి):** బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం చట్టారీత్యా నేరమని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, మందమర్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం వంటి కార్యకలాపాల పైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. శనివారం మందమర్రి సర్కిల్ కార్యాలయం ఆవరణలోని మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులు కాబడిన 42 మందికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడిపితే, డ్రైవర్ నియంత్రణ కోల్పోయి, తద్వారా ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం లేదా తీవ్రమైన గాయాలు వాటిల్లే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇకమీదట ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగిస్తూ, ఇలాంటి వ్యక్తులలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తూ, మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిపేట ఎస్సై ప్రవీణ్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం

**బెల్లంపల్లి, మార్చి 29, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలంలోని చిన్నబూద గ్రామానికి చెందిన పెద్దపల్లి మల్లయ్య పెంకుటిల్లు శనివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి పై భాగానికి ఎగిసిపడ్డాయి. మంటల్లో పై భాగంలో కప్పి ఉంచిన పెంకులన్నీ పూర్తిగా కాలిపోయాయి. ఇంటి లోపలి భాగంలో కూడా మంటలు వ్యాపించి వస్తువులు కాలిపోయాయి. ఈ అగ్ని ప్రమాదంలో రూ లక్ష నగదుతో పాటు కొంత బంగారం కాలిపోయినట్లు తెలుస్తోంది. బెల్లంపల్లి ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు పెద్దపల్లి మల్లయ్య వేడుకున్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నర్సంపేట మార్చి 29 (జనం సాక్షి) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నర్సంపేట నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ మెంబర్ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించటం జరిగింది. అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో కేక్ కట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొక్కు జంపయ్య,వేములపల్లి సూర్య ప్రకాష్ రావు,నాయిని కుమార్,అల్లాడి వెంకట నారాయణ,మండల సదానందం,పంచ మర్తి రామారావు,తోట వెంకన్న,పుల్లూరు కుమారస్వామి,ఏండీ బషీర్,కోలిపాక పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అగ్రహం

**పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ**



**పాలకుర్తి, మార్చి 29(జనంసాక్షి) :** ప్రభుత్వ ఉన్నత శ్రేణి అస్పత్రిలో పని చేస్తున్న వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండడంతో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత శ్రేణి ఆస్పత్రిని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. అస్పత్రినంతా కలియ తిరిగారు. ఆసుపత్రిలో సిబ్బంది ఎంతమంది. హాజరైన సిబ్బంది, గైర్హాజరైన సిబ్బంది. ఎంత మంది అని బయోమెట్రిక్, రికార్డులను తనిఖీ చేశారు. మందుల లభ్యత గురించి ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తికి చుట్టూ 40 గ్రామాల నుంచి ఈ అస్పత్రికి తరలివచ్చి వైద్య చేయించుకుంటా రని పేర్కొన్నారు. అందుకోసం వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు రా పాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, వీరమనేని యాకాంతరావు, గాదపాక బాస్కర్, చిలువేరు కృష్ణ మూర్తి, కమ్మగాని నాగయ్య, గడ్డం యాక సోమయ్య. ఎండి మదార్, కామారపు సునీల్ ఉన్నారు.

## వృద్ధాశ్రమాల్లో ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ ఎంజీఎం, మార్చి 29(జనంసాక్షి):** సాయి ఓల్డ్ ఏజ్ హెూమ్ తిమ్మాపూర్, ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరములను గౌరవ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి యం.సాయికుమార్ ప్రారంభించారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ ఎవరైనా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేసినట్లయితే వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి తగిన న్యాయము చేస్తామని తెలిపినారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సమాజంలోని సమస్యల పరిష్కార మార్గము చూపుతామని తెలిపినారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాలలో, మండలాలలో, పట్టణ ప్రాంతంలోని ఆరోగ్య సమస్యాత్మక ప్రాంతాల ప్రజలను గుర్తించి, వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపినారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ పి.శ్రీనివాసరావు, వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ సాయి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు



**నర్సంపేట మార్చి 29 ( జనం సాక్షి) :** నర్సంపేటమండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య హాజరయ్యారు. జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## వన్ టైం సెటిల్మెంట్ స్కిం సద్వినియోగం చేసుకోండి

- **నేడు, రేపు (మార్చి 30, 31) సెలవు రోజుల్లో కూడా**
- **సిటిజన్ సర్వీసు సెంటర్, మీ సేవా కేంద్రాలు**
- **పని చేస్తాయి**
- **బంపర్ ఆఫర్ స్కీమ్కు గడువు నేడు, రేపు మాత్రమే**
- **జిడబ్ల్యూఎంసి కమిషనర్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే**



**వరంగల్ ఎంజీఎం, మార్చి 29(జనంసాక్షి):** వన్ టైం సెటిల్మెంట్ గడువు ఈ నెల 31 తో ముగిస్తున్నందున నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని జిడబ్ల్యూఎసి కమిషనర్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో కోరారు. ఓ టి ఎస్ గడువు మార్చి 31 సోమవారం తో ముగుస్తున్నందున నేడు, రేపు (మార్చి 30, 31 తేదీలు) రెండు రోజులు సెలవు దినాలు ఉన్నప్పటికి సిటిజన్ సర్వీసు సెంటర్, మీ సేవా కేంద్రాలు పని చేస్తాయని, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. ముఖ్యంగా అధిక మొత్తం బకాయిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని 2024-25 వరకు గల పాత బకాయిలు, బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందాలని అన్నారు. నగర ప్రజలు ఈ బంపర్ ఆఫర్ను సద్వినియోగం చేసుకోని వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు గాని, లేదా సిటిజన్ సర్వీసు సెంటర్, కార్యాలయ ఆన్లైన్ కౌంటర్ల ద్వారా, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా గాని లేదా మీసేవ కేంద్రాల ద్వారా, మై జిడబ్ల్యూఎంసి మొబైల్ యాప్ ద్వారా లేదా **https://gwmc.gov.in/cdmataxenquiry.aspx** ద్వారా పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

